నలుగురు ఎస్సైల బదిలీ....



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ పరిధిలో నలుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఆత్మకూరు ఎస్సై జి. అనిల్‌కుమార్‌ను దామెరకు, నర్సంపేట ఎస్సై ఎ. సురేశ్‌ను నల్లబెల్లికి, మామునూరు ఎస్సై జి. రాజేశొడ్డిని సంగెం పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

క్రైం డీసీపీగా మురళీధర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైం డీసీపీగా డి మురళీధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. కమిషనరేట్ పరిధిలో చోరీల నియంత్రణ తోపాటు, పెండింగ్ కేసుల పరిష్కారంపై నూతన డీసీపీకి సీపీ పలు సూచనలు చేశారు.

అప్పులు తెచ్చి.. ఆస్తులు అమ్మి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామపంచాయతీ సర్పం చ్‌ల పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉంది. 2019 జనవరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రతిష్టాత్మకంగా భావించి ఆస్తులు అమ్మి మరీ పోటీ చేసి గెలిచారు. అంత వరకు బాగానే ఉంది. గెలిచాక నిధులు లేకపోవడంతో, రాకపో వడంతో ఇజ్జత్ కోసం సర్పంచ్‌లు తమకున్న భూములను అమ్మి మరీ అభివృద్ధి పనులు చేపట్టారు. చేసిన పనులకు బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు విపరీతంగా పెరుగు తుండడం, మరోవైపు అప్పులు ఇచ్చిన వాళ్లు ఇంటి చుట్టు తిరుగుతుండడంతో సర్పంచ్‌లు పల్లెలు వీడి పట్టణాల్లో ఉంటున్న దుస్థితి నెలకొంది. ఒకప్పుడు పీపుల్స్‌వార్ భయంతో పల్లెలు వీడిన సర్పంచ్‌లు ఇప్పుడు అప్పులోళ్ల తిరుగుతుండడంతో పల్లెలు వీడి పట్టణంలో వుంటున్న పరిస్థితి ఉంది.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ నియోజకవర్గంలోని నెల్లికుదురు పెద్దతండా పంచాయతీ సర్పంచ్ బానోతు రాజునాయక్ దుస్థితే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. 6 నెలల క్రితం సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టడంతో నాడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్పందించి రూ.5 లక్షలు సర్దుబాటు చేసినట్లు

ఇదీ... సర్పంచ్‌ల దుస్థితి

'నవతెలంగాణ'కు సర్పంచ్ రాజునాయక్ తెలిపారు. మరో రూ.4.70 లక్షల అప్పు అలాగే వుంది. ఇది ఒక పెద్దతండా సర్పంచ్ పరిస్థితే అనుకుంటే తప్పులో కాలేసినట్టే.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది సర్పంచ్‌ల పరిస్థితి రాజునాయక్ తీరుగానే వుంది. సర్కార్ ప్రత్యేక దృష్టి సారించకపోతే సర్పంచ్‌ల పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం లేకపోలేదు. గ్రామ స్వరాజ్యం తెస్తామని నిత్యం నినాదాలిచ్చే ప్రభుత్వం గ్రామ స్వరాజ్యమేమో కాని పంచాయతీలు పంచాయతీలల్లో నిధులు లేక ఇజ్జత్ కోసం సర్పంచ్‌లు అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులు చేస్తే ఇప్పుడేమో బిల్లులు రాక అప్పులు తెచ్చిన దగ్గర ముఖం చూపించుకోలేక సర్పంచ్‌లు తప్పించుకు తిరుగుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ హెచ్చరికల భయంతో సర్పంచ్‌లు పంచాయతీల్లో వుండకుండా పట్టణాల్లో మకాం వేసేవారు. ఇప్పుడు కూడా పల్లెలు వీడి పట్టణాల్లో మకాం వేసే దుస్థితి నెలకొంది. కారణం తెచ్చిన అప్పులు చెల్లిం చలేక, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పులు ఇచ్చిన వాళ్లకు ముఖం చూపించుకోలేక సర్పంచ్‌లు నానా బాధలు పడుతున్నారు. ఇందుకు మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండలం పెద్ద తండా సర్పంచ్ బానోతు రాజు నాయక్ దుస్థితిని పరిశీలిస్తే వాస్తవాలు ఇట్టే అర్థమవుతాయి.

అప్పులు తెచ్చి భూములు కొని..

నెల్లికుదురు మండలం పెద్దతండా పంచాయతీ సర్పంచ్ బానోతు రాజునాయక్ తన గ్రామంలో సర్కార్ భూమి లేకపోవడంతో శ్మశాన వాటిక, నర్సరీలకు భూమి కేటాయించడానికి అప్పు తెచ్చి మరీ భూమి కొన్నాడు. రూ.2.10 లక్షలతో 8 గుంటల భూమి కొని శ్మశాన వాటికకు కేటాయించాడు. రూ.2.60 లక్షలతో 15 గుంటల భూమి కొని నర్సరీకి కేటాయించాడు. మరో రూ.5 లక్షలు అప్పు తెచ్చి సిసి రోడ్డు నిర్మాణం చేశారు. రూ.2 వడ్డీతో అప్పులు తెచ్చి మరీ పనులు చేశారు.

వేతనాలివ్వలేకపోతానం..

చిన్నముప్పారం (సిఎం) పెద్దతండా గ్రామపంచాయతీలో ఇద్దరి కార్మికులు పనిచేస్తున్నారు. గత 3-4 నెలలుగా వీరికి వేతనాలు ఇవ్వలేకపోతున్నామని సర్పంచ్ బానోతు రాజునాయక్ 'నవతెలంగాణ'కు తెలిపారు. ఒక్కో కార్మికుడికి నెలకు రూ.8,500 వేతనాన్ని చెల్లించాల్సి వుందన్నారు. పంచాయతీలో నిధులు లేక వేతనాలు ఇవ్వలేకపోతానం.. అసరానికి అంతో, ఇంతో వాళ్లకు ఇస్తూ పనులు ఎల్లతీసు కుంటానం.. 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీకి రాలేదా ? 'నవతెలంగాణ' ప్రశ్నకు రాజునాయక్ 'డబ్బులు ట్రాక్టర్, ట్యాంకర్, ట్రయిలర్‌లకు సంబంధించి ఇఎంఐ కింద కట్టుకున్నరు.. ఇప్పుడు జీతాలిచ్చేదందుకు డబ్బుల్లేవ్..



రూ.2 వడ్డీతో అప్పు తెచ్చా..

గ్రామ అభివృద్ధి కోసం రూ.2 వడ్డీకి అప్పులు తెచ్చి శ్మశానవాటిక, నర్సరీలకు కేటాయించేందుకు భూమి కొన్నా.. సిసి రోడ్డు వేసేందుకు రూ.5 లక్షల అప్పులు చేసి.. ఇదే క్రమంలో మా నాన్న చనిపోవడం, మరోవైపు అప్పులకు వడ్డీలు పెరుగుతుండడం, భూములకు కేటాయించిన డబ్బులు చేతికి రాకపోవడత, అప్పులు ఇచ్చినోళ్లు ఇంటి చుట్టు తిరుగుతుండడంతో ఇల్లు ఒదిలి పోయినా.. ఒకానొక దశలో మనస్తాపానికి గురై సీఎం కేసీఆర్‌కు విషయం తెలియాలని సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ పెట్టిన దీంతో మా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పిలిపించుకొని రూ.5 లక్షలు ఇప్పించిండు.



-బానోతు రాజునాయక్, సీఎం పెద్దతండా



హనుమకొండ జిల్లాకు

కార్మిక భవన్ మంజూరు

- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హర్షం

నవతెలంగాణ- హన్మకొండ

కార్మికుల సంక్షేమం, అభ్యున్నతికి హనుమకొండ జిల్లాకు కార్మిక భవన్ ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి కార్మికులను ఏకతాటపైకి తీసుకొచ్చి ఏటా మే మొత్తం నిర్వహిస్తున్న కార్మిక మాసోత్సావాల్లో భాగంగా కార్మిక భవన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించడంతో స్పందించి ఆదివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రతి జిల్లాలో ఒక్క కార్మిక భవన్ ఏర్పాటు చేసేందుకు హామీనిచ్చారన్నారు. ఇందుకు వరంగల్ జిల్లా ప్రజల పక్షాన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక నాయకులు జాతీయ ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎండీ సాదిక్ , ట్రై సిటీ అధ్యక్షులు భిక్షపతి, రఘపతి రెడ్డి, కొండయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.



నెంబర్ ప్లేట్ లేని 348 వాహనాలు సీజ్

- ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలిస్ కమిషనరేట్ పరిధిలో రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ లేకుండా సంచరిస్తున్న 348 వాహనాలను సీజ్ చేసి సదరు యజమానులపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు వరంగల్ పోలిస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశానుసారం త్రినగరాలతోపాటు కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తున్న వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, మార్ఫింగ్ చేసినవి, నెంబర్ ప్లేట్లకు మాస్కులు పెట్టిన వాహనాలను గుర్తించి సంబంధిత యజమానులపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. గత నెల 1వ తేదీ నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులతోపాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా రోజువారీ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. సీజ్ చేసిన 348 వాహనాల్లో 4 కార్లు, 1 ఆటో, 343 ద్విచక్రవాహనాలు ఉన్నాయన్నారు. ట్రాఫిక్ పోలిస్‌స్టేషన్ పరిధిలో 93, హన్మకొండ పోలిస్‌స్టేషన్ పరిధిలో 126, కాజీపేట పరిధిలో 72 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. వీటిని సంబంధిత పోలిస్ స్టేషన్‌లకు అప్పగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు ఇ. బాబులాల్, రామకృష్ణ, వరంగల్ ట్రాఫిక్ ఎస్సైలు రాజబాబు, డేవిడ్, మిల్స్ కాలనీ ఎస్సై సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

దత్తత గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : సీఎండీ గోపాల్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దత్తత తీసుకున్న గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎన్‌పిడిసిఎల్ సీఎండీ ఎ గోపాల్‌రావు కోరారు. సోమవారం హన్మకొండ, జనగామ, భూపాలపల్లి సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డీఈలు, ఏడీఈలు, ఎస్ఏఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెవెన్యూ వసూళ్లను పెంచాలన్నారు. హెచ్‌టి సర్వీ సుల మంజూరు వేగవంతం చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్‌లను నివారించాలన్నారు. విధిగా అధికారులు హెడ్ క్వార్టర్‌లో వుండాలని తెలిపారు. వ్యవసాయ సర్వీసులను పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు వెంటనే స్పందించాలన్నారు. కాలిపోయిన, పనిచేయని మీటర్లను మార్చాలన్నారు. బిల్ స్టాప్, డిస్‌కనెక్షన్, చేయబడిన సర్వీసులను తనిఖీ చేయాలన్నారు. నాయీ బ్రాహ్మణులు, దోభీఘాట్, లాండ్రీల సర్వీసులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల తరలింపు డిపార్ట్‌మెంట్ వెహికిల్స్‌లోనే చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు, కమర్షియల్ డైరెక్టర్ పి. సంధ్య రాణి, ఫైనాన్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి. తిరుపతిరెడ్డి, సీజీఎంలు మోహన్‌రావు, అశోక్‌కుమార్, కిషన్, సదర్‌లాల్, డీఈ ఐటి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 36 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ అందించాలి : కిసాన్ కాంగ్రెస్

నవతెలంగాణ- ములుగు

ములుగు సబ్ స్టేషన్ సోమవారం ములుగు సబ్ స్టేషన్ ఎదురుగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ 24 గంటలు అందించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. అనంతరం డిఈ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. పంటలు పండే సమయంలో కరెంట్ కట్ చేస్తున్నారని విమర్శించారు. నాణ్యమైన కరెంట్ అందించి రైతులను ఆదుకోకుంటే పోరాటం ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాం రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, మండల అధ్యక్షులు చాంద్ పాషా పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఈనెల 15 నుంచి

రేవంత్‌రెడ్డి పాదయాత్ర

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి 'హాత్ సే హాత్ జోడో' అభియాన్ పాదయాత్ర ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్‌ను విడుదల చేశారు. తొలుత ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రేవంత్‌రెడ్డి తన పాదయాత్రను పూర్తి చేశారు. తాజాగా ఈనెల 15వ తేదీన వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల నుండి ప్రారంభం కానుంది. ఇందుకు ఆయా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిలు పాదయాత్రను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. ఏదేమైనా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గమైన పాలకుర్తి నుండి పాదయాత్ర ప్రారంభించనుండడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి పాదయాత్ర రెండో దశ ప్రారంభం కానుంది. తొలి విడతలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో పాదయాత్రను నిర్వహించిన రేవంత్‌రెడ్డి తుది విడతలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఈనెల 15వ తేదీ నుండి పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 15వ తేదీన పాలకుర్తి



నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలం నుండి పాదయాత్ర ప్రారంభం కానుంది. 16వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గంలో 17వ తేదీన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, 18, 19 తేదీలలో మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్రకు విరామం ఇచ్చారు. 20వ తేదీన వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పాదయాత్ర జరుగనుంది. 21, 22 తేదీలలో భూపాలపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించనున్నారు. 23 నుండి 26వ తేదీ వరకు రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొననున్నారు. తిరిగి ఫిబ్రవరి 27న పరకాల నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తారు.

వరంగల్ పశ్చిమ, తూర్పులో పాదయాత్ర

హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు పాదయాత్రను ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఇప్పటికే గత వారం రోజులుగా పాదయాత్రను నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. ఈనెల 9వ తేదీ నుండి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులు పాదయాత్రను ప్రారంభించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఈనెల 20వ తేదీన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్రను నిర్వహించనున్నారు.

నర్సంపేటలో లేనట్టేనా..?

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించిన సందర్భంలో నర్సంపేట నియోజకవర్గాన్ని మినహాయించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో పాదయాత్ర నిర్వహించారు. నర్సంపేట ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విముఖత నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గాన్ని మినహాయించి మహబూబాబాద్ నియోజకవర్గం మీదుగా పాదయాత్ర చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తుది విడత పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈనెల 15వ తేదీ నుండి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జరుగనుంది. ఈ విడతలో సైతం నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర వున్నట్లు షెడ్యూల్‌లో కనిపించలేదు. తుది విడత పాదయాత్రలోనూ నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర లేని పక్షంలో ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించే అవకాశం లేదని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

పాదయాత్రకు జీపీ సిబ్బంది సమస్యల వెల్లువ

నవతెలంగాణ-దేవరుప్పుల

గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్ర రెండవ రోజు సోమవారం దేవరుప్పుల మండలంలో కొనసాగింది. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన ముందుగా ధర్మపురం గ్రామంలో సాయుధ పోరాట యోధుడు దర్గా నాయక్‌ను కలిసి పోరాట స్ఫూర్తిని విషయాలను తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని షేక్ బందగీ స్థూపానికి, సమాధి వద్ద నివాళులర్పించి అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాగా పాదయాత్రకు జీపీ సిబ్బంది తమ వెతలు వెలిబుచ్చుకున్నారు. మండల వ్యాప్తంగా 32 గ్రామపంచాలయతీల్లో 14జీపీలకు 3నెలల జీతాలు, మిగతా వాటికి సుమారు ఐదు నుంచి ఏడు నెలల వరకు జీతాలు ఇవ్వట్లేదని గోడు వెల్లబోసుకున్నారు. మేజర్ గ్రామపంచాయతీలు గొల్కొండ, దేవరుప్పుల, చిన్నమడూడరు, సింగరాజుపల్లి,, పెద్దమడూరు, కడవెండికి మూడు నెలలుగా, చిన్న పంచాయతీలకు ఏడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని వాపోయారు. దీంతో జీపీ సిబ్బంది కుటుంబ పోషణ భారంగా మారుతుందని, వచ్చిన బిల్లులు కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ బిల్లులకే



సరిపోతున్నాయని తెలిపారు. మూడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో తమ కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీపీ సిబ్బంది చనిపోతే రూ.20వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.5వేలు, రూ.6వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేండ్లలో అప్పుల బాధలతో జీపీ సిబ్బంది ఇద్దరు చనిపోయారని, ప్రస్తుతం తమ పరిస్థితి కూడా లానే ఉందని తమ గోడును వెల్లబోసుకున్నారు.

లక్ష్య చేధనకు రానున్న 47 రోజులు కీలకం

నవతెలంగాణ- కోల్ బెల్ట్

2022-23 ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 74 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య చేధనకు రానున్న 47 రోజులు కీలకమైనవని జీఎం(సిడిఎన్) కె సురేష్, ఈడీ(కోల్ మూమెంట్) జె ఆల్విన్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఆదేశించారు. గత 12 రోజులుగా రోజుకు 2.14 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చే యగలిగామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తే అనుకున్న ఫలితాలు రాబట్టగలమని ధీమా వ్యక్తం చేశారు. ఓపెన్ కాస్ట్ గనులలో మట్టి వెలికితీత పనులు వేగవంతం అయ్యేలా, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ వెలికి తీసేలా సదరు కాంట్రా క్టర్లను అప్రమత్తం చేయాలని ఏరియా జీఎంలను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియలను వేగవంతం అయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న దష్ట్యా విద్యుత్ కేంద్రాలకు



నిరాటంకంగా బొగ్గు సరఫరా జరగాలని, నిర్దేశిత రేకులకు తగ్గకుండా బొగ్గు రవాణా చేయాలన్నారు. ఈ సమావేశంలో అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్. ప్రసాద్, భూపాలపల్లి జిఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎన్. రామలింగం ఏజిఎం(ఈఅండ్‌ఎం), ప్రాజెక్ట్ ఆఫీసర్లు టి. వెంకట్రామిరెడ్డి కేటికే ఓసీ-2, రాజశేఖర్ కేటికే ఓసి-3,ఎ.వసంత్ ఎస్ఈ(ఐఈడి) పాల్గొన్నారు.

అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు : కాంగ్రెస్

నవతెలంగాణ-చిట్యాల

ప్రజలపై మోయలేని భారం మోపి ప్రజల నడ్డి విడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని గాంధీనగర్ కుమ్మరిపల్లి, వరికోలుపల్లి, నైన్ పాక, గోపాలపురం గ్రామాలలో హాత్సే హాత్ జూడో కార్యక్రమంలో భాగంగా మండ



లంలోని పలు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర చేపట్టారు ప్రభుత్వాలు దొందు దొందేనని ఎద్దేవా చేశారు. గ్యాస్, పెట్రోలు డీజిల్, నిత్యవసర సరుకులు, పురుగు మందులు ఎరువుల ధరలు నియంత్రణలో విఫలమయ్యా యన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు గుప్పించి ఒక్కటి నెరవేర్చలేదన్నారు. నేడు రైతులు కరెంటు కోసం ఎదురుచూపులు చూస్తూ ఆందోళన చెందుతున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈనెల 21,22 న మండలంలో రేవంత్ రెడ్డి ఆత్ సే హార్ట్ జోడో యాత్ర పర్యటన విజయవంతం చేయాలన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి జిల్లా నాయకులు మధువంశీకృష్ణ రాజ కొమురు కొమురయ్య బోట్ల రవి రాజు మూలశంకర్ గౌడ్ నక్క భాస్కర్ కంకణాల శంకర్ తొట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్ కోరారు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రామ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సమయపాలన పాటించటం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు క్లీన్ చెయ్యక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులే తరగతి గదు లను శుభ్రం చేసుకోవాల్సి వస్తుందని ఆరోపించారు. శిక్ష పడ్డ ఖైదీలకు జైలులో పెట్టే ఆహారం బాగుంటుందని, కానీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భో జనం అందించడం లేదని ఆరోపించారు. పెరిగిన ధరలకు రూ.12తో ఒక్క పూట భోజనం ఎట్లా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. వసతి గృహాల్లో విద్యా ర్థులకు రూ.35తో మూడు పుటల భోజనం ఎలా వస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, రితివిక్, రాజు పాల్గొన్నారు.

16-20వ తేదీ వరకు టెన్త్ టాలెంట్ టెస్ట్

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్

నవతెలంగాణ - ములుగు



ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గూగులోత్ రమేష్ కోరారు. ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. టాలెంట్ టెస్ట్‌కు అన్ని విద్యాసంస్థలు యజమాన్యం ప్రిన్సిపాల్స్, విద్యార్థులు అందరు సహకరించాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరా టం చేయడమే కాకుండా విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తామ న్నారు. జాగటి రవితేజ, స్వామి, బాలు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత

- సీఐ పులి వెంకట్ గౌడ్

నవతెలంగాణ-గణపురం



కోటగుళ్లలో ఈనెల 18న నిర్వహించనున్న శివరాత్రి మహోత్సవానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామని చిట్యాల సీఐ పులి వెంకట్‌గౌడ్ అన్నారు. సోమవారం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శివ కళ్యాణ మహోత్సవ కళ్యాణ పత్రికలను సీఐ వెంకట్ గౌడ్, గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ పత్రికలను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ శివ కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆలయానికి ఇరువైపులా ప్రధాన రహదారి సమీపంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తామన్నారు. శివ కళ్యాణ మహోత్సవం సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీకి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నరేష్, కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళలో లౌడ్ స్పీకర్స్, బ్యాండ్స్ ఉపయోగిస్తే చర్యలు : వరంగల్ సీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సమయపాలన పాటించకుండా లౌడ్ స్పీకర్లు, బ్యాండ్ వాయిద్యాలు ఉపయోగించే వారిపై కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్‌ఏవీ రంగనాథ్ ప్రకటనలో హెచ్చరించారు. కొంత మంది వ్యక్తులు, సంస్థలు సమయపాలన పాటించకుండా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తుండడంపై పోలీసులకు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వృద్ధులు, వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంతోపాటు విద్యార్థుల పరీక్షలను దృష్టిలో వుంచుకొని పోలీసు కమిషనర్ సమయపాలన పాటించకుండా లౌడ్ స్పీకర్లు, బ్యాండ్ వాయిద్యాలను వినియోగించే వారిపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6గంటలకు ముందుగాని రాత్రి 10గంటల తరువాత గాని లౌడ్ స్పీకర్లు వినియోగించరాదన్నారు. ఇంటిలో జరిగే శుభకార్యాలతోపాటు ఇతర సందర్భాలలో రాత్రి సమయంలో డీజేలు, బ్యాండ్ వాయిద్యాలు, క్రాకర్ల కాల్చివేతతో శబ్దకాలుష్యంతోపాటు వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, విద్యార్థులు, సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. ఈ సమయాలకు భిన్నంగా వినియోగిస్తే ప్రజలు డయల్ 100కు సమాచారం అందిస్తే పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. సంబంధితాధికారులు చర్యలు తీసుకోని పక్షంలో వరంగల్ పోలీస్ కమిషనర్ 8712685100కు సంక్షిప్త సమాచారంతో మెసేజ్ చేయాలని కమిషనర్ సూచించారు.

బొమ్మ పూర్ గ్రామంలో ఘనంగా లక్ష్మీదేవి బోనాలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో సోమవారం లక్ష్మీదేవి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్పలతలక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, పూజారులు కిష్టయ్య రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

శిఖండి రెండు తలల పాము హల్‌చల్...

నవతెలంగాణ-గణపురం



మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో శిఖండి రెండు తలల పాము హల్ చల్ చేసింది సోమ వారం శ్రీ రామలింగేశ్వర అభయాంజ నేయ స్వామి దేవాలయ ప్రధాన ద్వారం ముందు శిఖండి రెండు తలల పాము వింత ఆకారంలో దర్శనమిచ్చింది. దీంతో ఒక్కసారిగా స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి ఆ పామును వీక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు సర్పంచ్ ఓద్దుల విజయ అశోక్ రెడ్డి, ములకలపల్లి రాజురెడ్డి ఎడ్ల.నాగరాజు ఆ పామును పట్టుకొని ఓ సంచిలో వేసి దాన్ని సురక్షితమైన మొరంచ వాగు ప్రాంతం లో వదిలారు.



పొదుపు చేయడం అలవర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళనుండి తప్పించుకోవాలంటే బ్యాంకు ఓటీపీ లు కానీ, ఇతర లింక్లు కానీ, ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశ పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసగాళ్ల బారిన పడకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1930 మరియు 14448 వినియోగించుకోవాలని అన్నారు. ఈ నెల 13 నుండి 17వ తేదీ వరకు అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తామని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ తిరుపతితోపాటు భూపాలపల్లి బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు విశ్వాసం కల్పించాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



సామాన్య ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందన్న విశ్వా సాన్ని పోలీసులు కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భూమి, కుటుంబ, ఆర్థిక, గొడవలు, చీటింగ్ కు సంబంధించిన 15 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిశీలించారు. ఫిర్యాదిదారుల సమస్యలపై విచారణ జరిపి చట్ట పరంగా పరిష్కరించాలని సంబంధిత పోలిస్ అధికారులను ఆదేశించారు.

పొదుపు.. కుటుంబానికి ఆర్థిక భరోసా...

- కెనరా బ్యాంకు డీఎం థామస్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మహిళలు పొదుపు చేయడం వారి కుటుంబానికి ఆర్థిక భరోసా అని కెనరా బ్యాంకు డీఎం థామస్ అన్నారు. సోమవారం మండలంలోని పస్రా గ్రామంలో కెనరా బ్యాంక్ పస్రా నాగారం బ్రాంచ్ మేనేజర్ జి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2023ల్లో భాగంగా మహిళా సంఘాల అవగాహన సమావేశం నిర్వహించారు. డీఎం థామస్ హాజరై మాట్లాడారు. సైబర్ నేరాల భారీన పడకుండా బ్యాంకు ఓటీపీలు , ఇతర లింకులు, ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశ పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. బాధితులుంటే 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్‌లలో ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్‌బిఐ. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 13 నుండి 17 వరకు జిల్లా లోని అన్ని బ్యాంకుల ద్వారా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పస్రా నాగారం బ్రాంచ్ సెబీ శర్మ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్‌ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ దృష్టి లోపం సమస్యలు వరిష్కరించుకోవాలని బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 27వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి కోరారు. సోమవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి 27వ వార్డు లోని జవహర్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వ హించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి వారంలో 5 రోజులపాటు కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తారన్నారు. రోజుకు ప్రతి శిబిరంలో 120 నుంచి 150 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం కల్పించే సదు పాయాలు ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు నాలుగు వేలు ఖర్చు అవుతాయని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ కౌన్సిలర్ నూనె రాజు, బీఆర్ఎస్ అర్బన్ నాయకులు పైడిపల్లి రమేష్, మంతెన రాజేష్, తిరుపతి గౌడ్, కాలనీ నాయకులు ముత్యాల రాజబాబు, కుక్కముడి సంపత్, వైద్య సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి : జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్



కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ గ్రామస్తులను కోరారు. మండలంలోని సూరారం గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, డాక్టర్ జగదీష్, సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, కారోబార్ ఏ రాజమౌళి, ఏఎన్ఎంలు కనకదుర్గ, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌వాష్ సెట్ అందజేత

నవతెలంగాలణ-చిట్యాల



మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి-సి అంగన్వాడీ సెంటర్-2కి కేర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యూనిసెఫ్ వారి సహకారంతో హ్యాండ్ వాష్ సెట్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కేర్ సంస్థ ప్రతినిధి గోపగాని సదానందం మాట్లాడారు. మండల కేంద్రంలో అంగన్వాడీ సెంటర్ లో హ్యాండ్ వాష్ సెట్ ను ఫిటింగ్ చేసి అంగన్వాడీ టీచర్ పుల్ల భాగ్యలక్ష్మి కిఅందజేసినట్టు తెలిపారు. కేర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు యూనిసెఫ్ సహకారంతో అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంపొందించేందుకు పిల్లలకు వచ్చే అంటువ్యాధులు, సీజన్ లో వ్యాధుల నుండి రక్షణ కల్పించే ఉద్దేశంతో హ్యాండ్ వాష్ సెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లద్దునూరి కొంరమ్మ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య పాల్గొన్నారు.

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలి
- ఐటీడీఏ ముందు పోడు రైతుల ధర్నా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సోమ వారం ఐటీడీఏ కార్యాలయం ముందు ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు తుమ్మల వెంకటరెడ్డి , ప్రసాద్, యానాల అనంతరెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అటవీ పరిరక్షణ పేరుతో నూతన చట్టాన్ని తేవాలని కుట్రపూరిత ఆలోచనలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఆదివాసీల రక్షణ కొరకు తెచ్చిన చట్టాలు పిసా వన్ ఆఫ్ సెవెంటీని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. దీనికి తోడు ప్రభుత్వం నూతన అటవీ పరిరక్షణ చట్టం తేవడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోడు భూములకు హక్కులు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా హామీలను ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్నా అర్హులైన వారికి హక్కులు రాలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి 11లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు కల్పి స్తామని పేర్కొన్నా జిల్లాలో ఇందుకు విరుద్ధంగా అధికారులు గ్రామసభలు నిర్వహిస్తూ అర్హులైన వారికి హక్కు పత్రాలు రాకుండా కుట్ర పన్నుతున్నారని తెలిపారు. జిల్లాలో 94 వేల దరఖాస్తులు పెట్టుకుంటే కేవలం 2500 మందికే జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి కమిటీ చేతులు దులుపు కుందన్నారు. రెవెన్యూ భూముల్లో పదివేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్న ప్రభుత్వం వారిని కూడా పట్టించు కోవడం లేదన్నారు. వెంటనే జాయింట్ సర్వే చేసి అర్హులైన పేదలందరికీ రెవెన్యూ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీఓ అంకిత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు పోదాం రత్నం బానోతు నర్సింహ పల్లెబోయిన స్వామి, బుర్ర ఆనంద్ పైడి ,దుగ్గి చిరంజీవి ,తోలం కిష్టయ్య, రవీంద్ర చారి, ధారావత్ దేవనాయక్, తదితరులు పాల్గొన్నారు



పంచాయతీ కార్మికులకు వేతనం రూ.15,600 ఇవ్వాలి

ఎంపీడీఓ కు వినతి

నవాతెలంగాణ-వెంకటాపురం



పంచాయితీ కార్మికులకు రూ.15,600 వేతనాన్ని చట్టప్రకారం చెల్లించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న పాదయాత్రలకు సంఘీభావంగా మండల కేంద్రం నుంచి చేస్తున్న పాదయాత్ర సోమవారం రెండవ రోజు అలుబాక నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు చేశారు. అనంతరం వినతి పత్రాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు. అనంతరం సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి హాజరై మాట్లాడుతూ... ఈనెల 28వన రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న పాదయాత్ర ముగింపు సభకు మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ హాజరకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ప్రేమ కుమారి, ఎన్వీ రమణ, సంద్ర సమ్మయ్య, వాయిలాల పోశాలు, గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు రంజిత్, లక్ష్మణరావు ,అనూష ,సుందర్ రావు ,తాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు అభినందనల వెల్లువ

నవతెలంగాణ-మల్హర్‌రావు







గీతకార్మికుల సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ చర్చల్లో ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మారగొనిశంకర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌల హక్కుల పోరాట సమితి మంథని నియోజకవర్గం యువజన అధ్యక్షులు అరెల్లి కిరణ్ గౌడ్, అరిగల వెంకటరాజు, బీసీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు గోటుగారి కిషన్ జి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గీత కార్మికులకు సంబంధించి నీరా పాలసీతో పాటు వారికి సంబంధించిన అనేక అంశాలను పరిష్కారం చేయాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారని, కొత్త సొసైటీలకు తక్షణమే గుర్తింపు ఇవ్వాలని పేర్కొనడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. వత్తిలో భాగంగా చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా పెంచాలని, మెడికల్‌కు సంబంధించి చాలా విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మున్నూరు కాపు సంఘం కృతజ్ఞతలు

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అసెంబ్లీలో మున్నూరు కాపు కులస్తుల గురించి మాట్లాడిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపు సోదరుల కోసం ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని,మున్నూరు కాపు విద్యార్థులకు హాస్టల్ మరియు ఇతర వసతుల సౌకర్యాలు కల్పించాలని, మున్నూరు కాపు కులస్తుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో మాట్లాడిన శ్రీధర్ బాబు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు

శ్రీధర్ బాబుకు గౌడ సంఘం సన్మానం

నవతెలంగాణ - కాటారం

గీత కార్మికుల సమస్యలు, గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ చర్చల్లో ప్రభుత్వం దష్టికి తీసుకురావడం పట్ల సోమవారం మంథనిలో దుద్దిల్ల శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు. కల్లుగీత కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మారగోనిశంకర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ హక్కుల పోరాట సమితి మంథని నియోజకవర్గం యువజన అధ్యక్షులు అరెల్లి కిరణ్ గౌడ్, అరిగెల వెంకట రాజం, బీసీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు గోటుగారి కిషన్ జి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని చింతల్లిపల్లికి చెందిన కలవచర్ల మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఎన్జీవో లయన్ స్వచ్ఛంద సంస్థ సేవ చైర్మన్ ఆకుల రమేష్ మంజుల పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. అనంతరం 50 కిలోల బియ్యం, రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందిం చారు. వారి వెంట మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుల రవీందర్, అధ్యక్షుడు ఆకుల హరీష్, కోశాధికారి సాదుల రవీందర్, నాయకులు అల్లం రవీందర్, రాకేం రవీందర్, కోడెల నరసింహ రాములు, చేరి సంపత్, శివరాజం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రానికి చెందిన అంకం స్వామి కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై వరంగ ల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న మండల కోఆప్షన్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సిరిపురం కుమారస్వామి, నరసింగం, క్యాతం రాజయ్య ఇన్ఫోసిస్ భద్రయ్య, తదితరులు ఉన్నారు.

మాజీ స్పీకర్ పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం గ్రామానికి చెందిన ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బత్తిని రాజు పెద్ద కుమారుడు బత్తిని భరత్ గత నెల రోజులుగా జిబి సింద్రో మ్ (గులి యన్- బారే సెంద్రోమ్) వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పి టల్‌లో వైద్యం పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ సిరికొండ మధు సూదనాచారి హాస్పటల్ కు వెళ్లి భరత్‌ను పరామర్శించారు. భరత్ ఢిల్లీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుకుంటూ సివిల్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. బాధిత కుటుం బానికి అన్ని విధాల అండగా ఉంటామని భరో సా ఇచ్చారు. కిమ్స్ వైద్యులతో కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

మాజీ స్పీకర్ ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన కంకణాల రజిత ఇటీవల మతి చెందింద. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి ఆర్థికసాయంగా నగదు పంపించగా బీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.8వేలు అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు దొడ్డ శంకర్ మండల యూత్ నాయకులు యుగంధర్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, నైన్‌పాక సర్పంచ్ తొట్ల లక్ష్మీ ఐలయ్య, నాయకులు జాలికపు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

భద్రత అవగాహన పక్షోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ- గణపురం



మండలంలోని బసవరాజు పల్లి సింగరేణి ప్రాజెక్టులో సోమవారం ఫైర్ ఫైటింగ్ పరికరాలు- వాటి ఉపయోగంపై భద్రత అవగాహన పక్షోత్స వాలను కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎండాకాలంలో ఫైర్ వల్ల జరుగు ప్రమాదాల నివారణ, తగిన జాగ్రత్తలు తీసు కోవాలని కార్మికులకు సూచించారు. ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్, మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పక్షోత్సవాల కాలమే కాకుండా ప్రతిరోజు ఫైర్ ఫైటింగ్ పరికరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, అడిషనల్ మేనేజర్ సిద్దిరాములు, ఇంజనీర్ మోహన్ రెడ్డి, షిఫ్ట్ ఇంచార్జ్ శ్రావణ్, వర్క్ మైన్ ఇన్స్పెక్టర్ మాదాసు సుదర్శన్, మెకానికల్ వర్క్ మెన్‌ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గ్యారేజ్ ఇన్‌చార్జి మల్లికార్జున్, పలువురు కార్మికులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ...

నవతెలంగాణ-మహదేవపూర్

గుర్తు తెలియని దుండగులు ఓ వ్యక్తి ద్విచక్రవాహనాన్ని చోరీ చేసిన ఘటన మహదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మాజీ ఉపసర్పంచ్ షాహిన్ ఖాన్ తన బైక్‌ను రోజు మాదిరిగానే సాయంత్రం అతని ఇంటి ముందు పార్కింగ్ చేయగా దొంగి లించారు. వాహనం సమాచారం తెలిస్తే 9493263327, 9704336417 నెంబర్లకు తెలిపితే తగిన బహుమానం అందజేస్తామని ఇదే విషయమై స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపాడు.

విద్యార్థులకు 'ఉచిత భోజనం' ప్రారంభం

నవతెలంగాణ - కాటారం





పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంబులెన్స్ సదుపాయాలతో పాటు ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలని మానవతా దృక్పథంతో ఊరూరా అంబలి కేంద్రాలతో సహా భోజన సదుపాయాలను ఏర్పాటు చేసున్నామని పేర్కొన్నారు. మంథని ఎమ్మెల్యే ప్రజలకు అవసరమయ్యే పనులు చేయడం లేదని ఆరోపించారు. పీజేఆర్ సంస్థ తరఫున ఉచిత కోచింగ్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షుడు ,ఎంపీటీసీ తోట జనార్ధన్, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, నాయకులు భూపెల్లి రాజు, పంతకాని సడవలి, లక్ష్మీ చౌదరి, రత్న సౌజన్య రెడ్డి, దబ్బెట రాజేష్, రామిళ్ల కిరణ్, డోలి అర్జయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. అనంతరం 20న మంథనిలో నిర్వహించ తలపెట్టిన పుట్ట లింగమ్మ ట్రస్ట్ మెగా జాబ్ మేళా పోస్టర్ ను ప్రజాప్రతి నిధులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సర్పంచ్ శ్రీపతిబాపు మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటందిస్తున్న జెడ్పీ చైర్మెన్ పుట్ట మధు సేవలు వెలకట్టలేనివన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మాట్లాడుతూ.. విద్యార్థుల చదువు సాఫీగా కొనసాగడానికి అన్నదానం ఉపయోగపడుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ మాట్లాడుతూ.. యువత కోసం మంథని పట్టణంలో 40 కంపెనీలతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశారన్నారు. రైతుబంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్,టౌన్ ప్రసిడెంట్ కూరతోట రాకేశ్,టౌన్ యూత్ అధ్యక్షులు రెవెల్లి రాజశేఖర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ డబ్బేట రవీందర్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపురావు,సీనియర్ మండల నాయకులు మెరుగు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



ఆదాని ఆస్తులపై జాయింట్ కమిషన్ కమిటీ వేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆదాని ఆస్తులపై ఆస్తులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జెపిసి) కమిటీ వేసి విచారణ జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట అన్ని బ్యాంకుల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కొరిమి రాజకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. దేశంలో ఆదాని అంబానీ ఆస్తులపై కమిటీ వేసి విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతుందని మండిపడ్డారు. దేశంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, హెచ్ లైన్స్ విశాఖ, ఉక్కు కర్మాగారం రైల్వే బొగ్గు పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కారు చావకగా అమ్ముతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సోతుకు ప్రవీణ్, క్యాతారాజ్ సతీష్, రమేష్, లావణ్య, తేజ శ్రీ, సౌజన్య, మోతే రమేష్, బండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పేదలపై ఆర్థికభారం పడొద్దనేదే లక్ష్యం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పేద ప్రజానీకంపై ఆర్థిక భారం పడకూడదన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో భాషబోయిన ఐలయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.60వేల విలువైన చెక్కును అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ... జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ చొరవతో సీఎంఆర్ఎఫ్ మంజూరు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వంగరి ప్రభాకర్, సర్పంచ్ రేగురి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహానాయక్, గోవిందరావుపేట మీడియా ఇంచార్జ్ పథ్వీరాజ్, అధికార ప్రతినిధి భూ రేటి మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

మండల సేవాలాల్ ఉత్సవకమిటీ అధ్యక్షుడిగా నర్సింహనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సద్గురు సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను బంజారాలను ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నరసింహ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి టేస్టా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. నరసింహ నాయక్, టెస్టా జిల్లా అధ్యక్షుడు భూక్య సక్కునాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. జయంతి ఉత్సవాలు మొదటిగా 15న గాంధీనగర్‌లో, 18న పెద్ద ఎత్తున గోవిందరావుపేట మండల కేంద్రంలో జరుపుకోవాలని అన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నర్సింహ నాయక్, ప్రధానకార్యదర్శిగా అజ్మెరా సురేష్, గౌరవ అధ్యక్షులుగా లావుడియా జోగ, భూక్య రాజు, కోశాధికారిగా సంసాత్ రాజు, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయక్, రాజు, సారయ్య, బాబూరావు, నర్సింగియా పాల్గొన్నారు.



అధైర్య పడవద్దు అండగా ఉంటాం : పుట్ట మధు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు అండగా ఉంటామని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతిచెందిన అనిపెద్ది చిలకమ్మా, గాదం శేఖర్, తాడిచెర్ల గ్రామంలో అనారోగ్యంతొ బాధపడుతున్న మాచర్ల రాజస్వామి, మతి చెందిన బానాల రమేష్ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గోనే శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు రావుల కల్పన మొగిలి, మండల కో ఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, మండల అధికార ప్రతినిధి బండి రాజయ్య,సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆనందమయిం జనస్వేరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ, వరంగల్
మంగళవారం 14 ఫిబ్రవరి 2023







సర్పంచ్‌కు కో-ఆప్షన్ సభ్యుడి పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రావూరు గ్రామసర్పంచ్ బండి సంతోష్ కుమార్ ఇటీవల బొల్లికుంట సమీపంలో ని వాగ్దేవి కళాశాల వద్ద జరిగిన కారు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ క్రమంలో సోమవారం జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సర్పంచ్‌ల ఫోరం మండల ప్రధానకార్యదర్శి బానోత్ వెంకన్ననాయక్ రావూరులోని ఆయనస్వగృహంలో సర్పంచ్ బండి సంతోష్ కు మార్‌ను పరామర్శించి తనలో మనోధైర్యాన్ని నింపారు.

మెట్టుగుట్ట దేవాలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-కాజీపేట

చారిత్రక మెట్టుగుట్ట మెట్టు రామలింగేశ్వరస్వామి, సీతా రామచంద్రస్వామి దేవాలయాల హుండీలను ఎండోమెంట్ పరిశీలకులు సంజీవరెడ్డి పర్యవేక్షణలో సోమవారం లెక్కించారు. శివాలయ హుండీల్లో రూ.2,53,950లు, రామాలయం రూ.72,579లు మొత్తం రూ.3,26,579లు సమకూరినట్లు ఈవో శేషుభారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు అభిలాష శర్మ, విష్ణువర్ధ నాచార్యులు, సత్యనారాయణశర్మ, ధర్మకర్తలు కుమారస్వామి, భూపాల్ రెడ్డి, సంధ్యారాణి, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని మల్లికుదుర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం సిరిబద్రి రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా అనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రభాకర్, యాదవరెడ్డి, చంద్రయ్య,శాంతయ్య, సత్యప్రకాష్, కిష్టయ్యలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల ఆవరణంలో అడుగు పెట్టిన గురువులను పూలువేస్తూ ఘనంగా స్వాగతించారు. మరణించిన ఉపాధ్యాయులు, చదివిన విద్యార్థులకు ఆత్మశాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలోజరిగిన తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే గురువులు మాట్లాడుతూ మేం చదువు చెప్పిన విద్యార్థులు అన్ని రంగాల్లో స్థిరపడినందుకు గర్వంగా ఉందని కొనియాడారు. అనంతరం విద్యార్థుల సాంసతిక సరదా కార్యక్రమాలు చూపరులను ఆకర్శించాయి.

హనుమకొండ ప్రజావాణిలో 85 దరఖాస్తులు



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయని డిఆర్‌డివో పీడి ఆకవరం శ్రీనివాస్ కుమార్, పరకాల ఆర్డీవో రాములు తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు జిల్లా నలుమూలల నుంచి వస్తున్న ధరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయాశాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కిరణ్‌ప్రకాష్, డిడబ్ల్యూ వో సబిత, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి మాధవిలత, డిసిఎస్‌వో వసంతలక్ష్మి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మడికొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ ఆర్కే బాలకృష్ణ చేతుల మీదుగా 58 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మామిడాల రాజేంద్ర మాట్లాడుతూ మడికొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అమర్‌నాథ్, ట్రెజరర్ రాజేందర్, డైరెక్టర్లు శ్రీనివాస్, ప్రత్యేక బృందం శ్రీనివాసరావు, రమ్య బాలు, జ్యోతి, కుమారి, శ్రీలత, అనిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ అడ్డాగా మాందారిపేట బస్టాండ్



నవతెలంగాణ-శాయంపేట

పరకాల-హనుమకొండ జాతీ య రహదారిపై మాందరిపేట స్టేజి వద్దఉన్న బస్‌స్టాప్ ద్విచక్ర వాహనా లకు పార్కింగ్ అడ్డాగా మారింది. బ స్టాప్ ఎదురుగా బైకులు పార్కింగ్ చే స్తుండడంతో ప్రయాణికులు రోడ్డుపై నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి బస్టాండ్ ఎదుట వాహ నాలు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పార్థివ దేహం కేఎంసీకి అప్పగింత



నవతెలంగాణ-మట్టెవాడ

సమాజ హితానికి బావి వైద్యుల బోధనకు ఉపయోగకరంగా ఉండేందుకు కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులకు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ నివాసి డాక్టర్ కందుల శోభారాణి మతదేహాన్ని సోమవారం అప్పగించారు. అనారోగ్య రీత్యా చనిపోయిన ఆమె మృతదేహాన్ని భర్త కందుల రమేష్ సమాజ హితం కోసం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌దాస్ అనాటమీ ప్రొఫెసర్ ప్రసూనలకు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ మాట్లాడుతూ వైద్యవృత్తిలో ఉండి ప్రజలకు సేవలు అందించిన శోభారాణి పార్థివదేహం వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు అందించడం అభినందనీయమనిఅన్నారు. కేయూ జ్యోతిరావుపూలే అధ్యయనకేంద్రం డైరెక్టర్‌గా శోభారాణి అందించిన సేవలు అపూర్వమని సాహిత్య ఉద్య మకారిని, మానవతావాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రావుయాదవ్, ఉపేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అదాని కుంభకోణంపై విచారణ జరిపించాలి : సీపీఐ



నవతెలంగాణ-మట్టెవాడ

ఆధాని కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి మోడీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో జేపీఎన్‌రోడ్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని ప్రజాధనాన్ని రూ.10 లక్షల కోట్లకు పైగా అక్రమంగా దోచుకున్న గౌతం ఆధానిని మోడీ కాపాడే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.పార్లమెంట్‌లో ప్రతి పక్షాలు ముక్తకంఠంతోకుంభకోణంపై విచారణ జరిపించాలని కోరుతున్నా ఏమాత్రం స్పందించకుండా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, మోడీ ప్రజలకు సమాధానం చెప్పకుండా మౌనం వహించడం వెనుక ఆధానిని రక్షించాలనే ఆలోచన ఉన్నట్లు అనుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఆధాని అంబానీలాంటి బడా పెట్టుబడిదారులకు అప్పగించాలనే కుట్రలను మానుకోవాలని లేదంటే ప్రజల చేతిలో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా వెంటనే ఆధాని మోసంవల్ల నష్టపోయిన ఎల్ఐసి, బ్యాంకులకు చెందిన వేలకోట్ల డబ్బులను రాబట్టాలని , భవిష్యత్‌లో ఇలాంటి కుంభకోణాలకు పాల్పడకుండా ఆదానిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ మండల నాయకులు సంద్ర కుమార్, జన్ను రవి, పరికిరాల రమేష్, లావుడ్యాదస్రునాయక్, భూజుగుండ్ల రమేష్, మంద ఐలయ్య, మస్కా సుధీర్, వలబోజు వెంకన్న, బచ్చలస్వప్న, సుప్రియ, అంజాద్, మేదరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో నామమాత్రంగా ప్రజావాణి

- ప్రజావాణికి గైర్హాజరైన ముఖ్య అధికారులు
- నిరాశతో వెనుదిరిగిన ఫిర్యాదుదారులు
- పదిసార్లు వచ్చినా పరిష్కారం దొరకలేదని ఆవేదన



నవతెలంగాణ-వరంగల్

బల్దియాలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పలువురు ముఖ్యమైన విభాగాలకు సంబంధించిన అధికారులతోపాటు కమీషనర్ హాజరు కాకపోవడంతో ఫిర్యాదుదారులు తీవ్ర విచారంతో తిరిగివెళ్ళిపోయారు. కమిషనర్ మాటను కింది స్థాయి అధికారులు బేఖాతరు చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఒక్కొక బాధితుడు తమ సమస్య పరిష్కారం కోసం మూడు నుండి పదిసార్లు ప్రజావాణికి వచ్చినా సమస్యమాత్రం పరిష్కారం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేకచర్యలు చేపట్టి ఫిర్యాదు దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

60 వినతులు ...

బల్దియా ప్రధాన కార్యాలయంలోని సమా వేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. బల్దియాకు చెందిన పలువిభాగాల ఉన్నతాధి కారులు ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణికి ఇంజనీరింగ్ విభాగం 6, టౌన్ ప్లానింగ్ విభాగం 37, పన్నుల విభాగం 6, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 8, నీటి సరఫరా విభాగం 3, మొత్తం 60 ఫిర్యాదులను స్వీకరించారు. దివ్యాంగుల సంఘ సభ్యులకు పబ్లిక్‌టాయిలెట్ మెయింటెయిన్ చేయడానికి ఇవ్వాలని, 44వ డివిజన్ కడిపికొండ బొడ్రాయి నుండి శివాలయం వరకు రోడ్డు వెడల్పు చేయాలని, 14వ డివిజన్ మధురకాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణం చేయాలనే వినతులను పలువురు కాలనీ ప్రజలు అందజేశారు.

ఈ ప్రజావాణిలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, సిహెచ్‌ఓ శ్రీనివాసరావు, డిప్యూటీ కమీషనర్లు అనిసూర్ రషీద్, జోనా, బయలజిస్ట్ మాధవరెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పు జర్నలిస్టులకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు



నవతెలంగాణ-మట్టెవాడ

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. సోమవారం రత్న హోటల్‌లో వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు జర్నలిస్టులకి కొంతదూరం అయినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎప్పుడు ఆలోచిస్తూనే ఉంటానన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం ఇప్పుడు కూరగాయల మార్కెట్‌దగ్గర ఉన్న తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం భవనాన్ని ఇక్కడి జర్నలిస్టులు అడిగిన వెంటనే తాను ఎమ్మెల్సీగా, సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కట్టించి తూర్పు జర్నలిస్టులకు గుర్తింపు తీసుకొచ్చాననే విషయాన్ని గుర్తు చేశారు. తూర్పు జర్నలిస్టు భవనంలో వర్కింగ్ జర్నలిస్టులు క్రియాశీలకంగా ఐక్యంగా ఉంటూ తూర్పు జర్నలిస్టుల సంఘాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆత్మీయ సమావేశంలో జర్నలిస్టులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్లో బాగంగా జర్నలిస్టులందరి కోసం మరో భవనాన్ని నిర్మించడంతోపాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాయిబాబా సాక్షిగా ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చినమాట విషయంలో వెనుకకు తగ్గనన్న విషయం ప్రతీ పా త్రికేయ మిత్రులకు తెలుసునని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, సదయ్య, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, వరంగల్ ఈస్ట్ పరపతి సంఘం అధ్యక్షులు కోరుకొప్పుల నరేందర్, వరంగల్ ఈస్ట్ జర్నలిస్టుల సంక్షేమసంఘం అధ్యక్షులు జక్కుల విజయ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఐజేయు రాష్ట్ర నాయకులు గాడేపల్లి మధు, గుల్షన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు జర్నలిస్టుల సహకారం ఉండాలి

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రాంకిషన్



నవతెలంగాణ-హనుమకొండ

ఉద్యోగులకు జర్నలిస్టుల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ అన్నారు. వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీకి సన్మాన కార్యక్రమం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగింది. జర్నలిస్టులకు టీఎన్జీవోస్ డైరీలను అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు, జర్నలిస్టులకు మధ్య ఎల్లప్పుడూ స్నేహ బంధం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, హేమ నాయక్, వెంకటేశ్వర్లు రెడ్డి గద్దెల రాజు, తోటచందర్ రావు, దుర్గారావు, రామకృష్ణ ఇంద్రసేనారెడ్డి, రవికుమార్, రవీందర్, సత్యనారాయణ, కిరణ్ కుమార్, కార్యదర్శి సతీష్, ఎండి అజార్, రవికుమార్, రఫీ, సందీప్, భాస్కర్, రాహుల్, రాజేశ్వరి, కుమారస్వామి, వీరన్న గణేష్, చిరంజీవి, రమేష్ కిషన్‌నాయక్, నాగేశ్వరరావు, మల్లేశం భాస్కర్, రవికుమార్, కాంటాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకేసి రాజేష్ , కార్యదర్శి గజ్జల కుమార్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, వైస్ ప్రెసిడెంట్లు బొడిగె శ్రీను, అల్లంవర్మ, యాంసాని శ్రీనివాస్, జనరల్ సెక్రటరీలు నరేందర్, పి.విష్ణువర్ధన్, ఈసీమెంబర్లు హరీశ్, శ్రీకాంత్, అంజనేయులు వేణుగోపాల్, దిలిప్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని, ఏసీడీ చార్జీలు ఎత్తివేయాలని వర్ధన్నపేట ఏడీఏ కార్యాలయం ఎదుట సోమవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో ఆందోళన కార్యక్రమాలు నిర్ నేపథ్యం లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని చెప్తున్నారని, రైతుప్రభుత్వం అని గొప్పలు చెప్పడానికే తప్ప ఎక్కడ కరెంట్ సరఫరా అవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు పంట చేతికందే సమయం ఆసన్నమైందని, రైతుల నోట్లో మట్టికొట్టవద్దన్నారు. ఇప్పటికైనా వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో అరగంటపాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రజా సంఘాల వినతి



నవతెలంగాణ-వరంగల్

బల్దియాలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల సమస్యలు సకాలంలో పరి ష్కరించాలని టీఎంఈడబ్ల్యూఏ, టీఎంఆర్‌పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో డీ సీ రషీద్‌కు వినతిపత్రం అందజేశారు. ఔట్‌సోర్సింగ్,ప్రైవేట్ సఫాయి ఇతర విభాగాలకు చెందిన కార్మికులు 60ఏళ్లకుపై బడిన వారు అనారోగ్యం బారిన పడి, చనిపోయినట్లు అయితే నెల రోజులలోపు వారి రక్త సంబంధీకులుకు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సఫాయి జవాన్లకు రూ.21వేలు వేతనం అందజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బోట్ల బిక్షపతి,ధర్మ రాజు, రాజారపు భాస్కర్,బోట్ల రమేష్, ఎల్ల స్వామి, రఘు, సుఖ్‌దేవ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జిల్లా కోర్టులో పనిచేసే పదకొండు మంది దళిత పారిశుధ్య కార్మికులను అక్రమంగా తొలగించిన కాంట్రాక్టర్‌ను వెంటనే శిక్షించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. తమను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ ఏకశిలా పార్కు వద్ద 7రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేస్తున్న కార్మికుల దీక్షా శిబిరాన్ని సోమవారం సందర్శించి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం మంద సంపత్ మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి పనిచేస్తున్న కార్మికులకు 2020-21 సంవత్సరంలో పీఎఫ్, ఈఎస్ఐ కట్టకుండా కాంట్రాక్టర్ మోసం చేశాడని, పీఎఫ్ డబ్బులు అడిగినందుకు 11 మంది పాత కార్మికులను అక్రమంగా తొలగించారన్నారు. కేవలం రూ.5 వేలకే పని చేస్తున్న కార్మికులను పీఎఫ్ డబ్బులు అడిగినందుకు వారు పనిచేయడం లేదని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని పనిలో పెట్టుకొని పని చేయిస్తున్నారని ఇది సరికాదన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల బకాయిలను చెల్లించివారిని పనిలోకి తీసుకోవాలని లేనిపక్షంలో కేవీపీఎస్ హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో తిప్పారపు సురేందర్, మేకల రజిత, స్వరూప, వినోద, పద్మ, సుకన్య, పుష్పలతలు పాల్గొనగా సీఐటీయూ జిల్లా నాయకులు వ్యాస బాబు, అనిల్, ఎన్నం వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, రేణిగుంట్ల చందర్‌లు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి



నవతెలంగాణ-శాయంపేట

ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని అడిషనల్ డిఆర్‌డిఓ రవి పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య సమావేశ మందిరంలో సోమవారం ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీడీ రవి పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరికి జాబ్‌కార్డు అందేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో 50 మంది కూలీలకు తక్కువకాకుండా పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఓ రంజిత్ కుమార్, ఏపీవో కీర్తిఅనిత, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-శాయంపేట


భూపాలపల్లి నియోజకవర్గంలో ఈనెల 21, 22 న టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టే హాథ్‌సేహాథ్ జోడో యాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జీఎస్ఆర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్‌హయాంలో అన్నివర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించి, రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై కాంగ్రెస్‌నాయకులు ఆందోళన చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు చింతల భాస్కర్, చిందం రవి, మారపల్లి రవీందర్, బాసాని రవి, కుమారస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ


నవతెలంగాణ-మట్టెవాడ

చలికాలం ఇబ్బందులు పడుతున్న అభాగ్యులకు వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్య రాత్రి దుప్పట్ల పంపిణీనీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వెనుక ముందు ఎవరు లేక కూడు, గుడు, కప్పుకోవడానికి గుడ్డలేక ఇబ్బందులు పడుతు వరంగల్ చౌరస్తా రోడ్లపై, వరంగల్ రైల్వేస్టేషన్‌లో పడుకొని చలికి ఇబ్బందులు పడుతున్న అనామకుల ఇబ్బందులను గమనించి మానవతాదృక్పథంతో చలి నుండి రక్షించాలననే ఆకాంక్షతో కొంతమంది అభాగ్యులకి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తమవంతుగా అభాగ్యులు తలదాచుకోవడానికి డే కేర్ సెంటర్ లు, రక్షణ ఏర్పాట్లు చేయాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బ్రహ్మశ్రీ మల్లిపెద్ది కృష్ణశాస్త్రి, ఆర్గనైజర్ శ్రవణ్, తంగిశెట్టి సందీప్, సిహెచ్ రమేష్, దివ్యశ్రీ పాల్గొన్నారు.









ఇకపై ప్రతీ సోమవారం గ్రీవెన్స్‌సెల్ : మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజల మెరుగైన సౌకర్యం కోసం వారి యొక్క సమస్యలపై అధికారుల చుట్టూ తిరగవద్దని ప్రజలు వారి సమస్యలపై ప్రతి సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రీవెన్స్ సెల్ నిర్వహించ బడుతుందని కమిషనర్ సింగారపు కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజల ఫిర్యాదులు స్వీకరించడానికి గ్రీవెన్స్ కార్యక్రమంలో అందు బాటులో ఉంటారని, ప్రజలకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఉపయో గించుకోని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని సింగారంపు కుమార్ తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని 12వ వార్డు అంబెడ్కర్ కాలనీలో సోమవారం సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాలు రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ సాధారణ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్టు తెలిపారు. దశలవారీగా అన్ని వార్డులకు సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

రైతులను గోస పెడుతున్న కేసీఆర్

సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వేళపాళాలేనివిద్యుత్ కోతలతో రైతులను ముఖ్యమంత్రి కేసీఆర్ గోస పెడుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరో పించారు. విద్యుత్ కోతలకు నిరసన గా సోమవారం గ్రేన్ మార్కెట్ పక్కన ఉన్న సబ్ స్టేషన్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి పార్టీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, నియోజకవర్గ ఇన్చార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోటి శ్రీనివాస్ మాట్లాడారు. రైతును రాజు చేస్తామని ప్రకటిస్తూనే ముఖ్యమంత్రి కేసీఆర్ వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలకు పాల్పడు తున్నాడని,దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వ విధా నాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉడత రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బడికె కష్ణస్వామి, వేముల మల్లేశం, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సబ్‌స్టేషన్ ఏడీఇకి వినతిపత్రం అందజేశారు.

పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత భాగం పొదుపు చేయడం అలవాటు గా చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. లీడ్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను సోమవారం కలెక్టరేట్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు చేయ డాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. వృథా ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేసుకో వాలని సూచించారు. సైబరు నేరగాళ్ళ నుండి తప్పించుకోవడానికి బ్యాంక్ ఓటీపీ లు కానీ, ఇతర లింకులు కానీ ఇతరులతో పంచుకోకూడదని, ఫ్రీగా వచ్చే డబ్బుల కు ఆశపడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.మోసగాళ్ల బారిన పడకుండా 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించాలని, ఇటువంటి కార్యక్రమం చేపట్టి నందుకు బ్యాంకు అధికారులను, జిల్లా అధికారులను ఆయన అభినందించారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆర్బిఐ అక్షరాస్యత వారోత్సవాలు నేటి నుండి 17 వరకు జిల్లాలోని అన్ని బ్యాంకుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత క్యాంపు లు వివిధ గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీ ఏరియాలో నిర్వహిస్తామని చె ప్పారు. ఈ సందర్భంగా అక్షరాస్యత వారోత్సవాల గోడ పత్రికను విడుదల చేశా రు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రామిరెడ్డి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, ఏపీడినూరొద్దీన్, జిల్లాలోని వివిధబ్యాంకుల అధికారులు, పోలీస్ సిబ్బంది, మున్సి పల్ సిబ్బంది, పెన్షనర్లు, బ్యాంక్ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి రోజున సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సేవాలాల్ జయంతి రోజున ఈ నెల 15న సెలవుదినంగా ప్రకటించా లని కోరుతూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు వినతిపత్రం అందజేశారు. బంజారాల తొలి దేశీయ సంస్కర్త గురువు సేవాలాల్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపడానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు అందరూ పాల్గొంటున్న సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేవ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిరాణా సామాగ్రి వితరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీలోని వర్ధన్ ఆశ్రమంలో, గాంధీనగర్‌లోని రాజరా జేశ్వరి వృద్ధాశ్రమంలో కిరాణా సామా గ్రిని అందించారు. వీవర్స్ కాలనీకి చెందిన ఎక్కడ దేవి వెంకటేశ్వర్లు తన తండ్రి యాదగిరి వర్ధంతి సందర్భం గా అనాథ ఆశ్రమాల్లో పదివేల రూపాయల విలువైన సామాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధి నాగరాజు, పూర్వ అధ్యక్షులు రంగరాజు ప్రవీణ్, పూర్వ రీజియన్ చైర్పర్సన్ శ్రీరామ్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ పేదలకు సాయం చేయడంలోనే ఎనలేని తృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్ ఆశ్రమ నిర్వాహకురాలు కత్తి లక్ష్మి, రాజరాజేశ్వరి ఆశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఓ భూమిలో కూలి పనికి వచ్చి పనులు నిర్వహిస్తున్న క్రమంలో కొంతమంది వచ్చి కారంచల్లి కొట్టి కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం విలేకరుల సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతు భూమి ఒక ఎకరం అయినా సర్వేనెంబర్ 287 బై బి బై టు బై వన్ బై వన్ లో రైతు భూమి ఉండగా అతను మమ్ములను సుమారు 50 మందిని కూలికి పనిచేయడానికి పిలిచాడని అందులో పని చేస్తున్న క్రమంలో నాపై కొంతమంది వచ్చి కారం చల్లి రాళ్లతో కట్టడంతో దళిత గిరిజన పేద కుటుంబాలకు చెందిన ఇద్దరికీ దెబ్బలు తగిలాయని మాపై ఆక్రమంగా కూలి పనికి వచ్చిన వారిపై కొట్టడం తిట్టడం సరైనది కాదని అన్నారు. అలాంటి వ్యక్తులపై విచారణ జరిపించి న్యాయం చేయాలన్నారు. వాళ్ళ భూమి అయితే రెవిన్యూలో అధికారులతో కలిసి విచారణ జరిపించుకోవాలని తెలిపారు. ఈ భూమిపై నాకు అన్ని ఆధారాలు ఉన్నాయని అయినప్పటికీ అనవసరంగా మాతో లొల్లి జరపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, జయరాజు, సతీష్‌తోపాటు కొంత మంది కూలీలు ఉన్నారు.



ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో సమావేశ మంది రంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. తరిగొప్పుల మండలం పోతారం గ్రామానికి చెందిన రైతు తిరుపతి రెడ్డి తన భూ సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు. జనగామ మండలం యశ్వంతపూర్ గ్రామానికి చెందిన 97 మంది గ్రామస్తులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన గంగారపు సోమయ్య-వరలక్ష్మి తమ భూమి అన్యాక్రాంతం అయ్యిందని, విచారణ జరిపి రికార్డులు నమోదు చేయాలని కోరారు. స్టేషన్‌గన్పూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన ఎల్లమ్మ భూమి వేరే వారి పేరు మీద ఉందని,విచారణ చేసి తన పేరు మీదికి బదలాయించాలని కోరారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన నిమ్మల నరసింహా రావు-రేవతి అనే దంపతులు తమ భూమి వేరే వారికి అన్యాక్రాంతం అయ్యిందని, తన పేరు మీదికి మార్చాలని నిరసన వ్యక్తం చేస్తూ దరఖాస్తు ఇచ్చారు. రెవెన్యూ శాఖకు 48 దరఖాస్తులతో పాటు మొత్తం 60 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ వివ రించారు. తమ పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, కోర్టులో ఉన్న భూ సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని కలెక్టర్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్డిఏపి రామిరెడ్డి, డిపిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, డిసిఓ కిరణ్ కుమార్, బిడి సి ఎస్ రోజా రాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకన్న, ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఎండి సలీమా అధ్యక్షతన సిఐటియు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో గతంలో పరిపాలించిన పాలకులు ప్రజలకు అన్యా యం చేశారని చెప్పుకుంటూ మేము అధికారంలోకి వస్తే కార్మికుల, ప్రజల,ఉద్యోగుల,పేద ప్రజల పక్షాన నిలబడి అందరికీ సాయం చేస్తామని వారిని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యా యం చేకూర్చే విధంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలు గు లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరుకులపై ఏ విధంగా ధరలు మోపుతున్నారో, అదేవిధంగా కార్మికులు జీవించడా నికి రోజువారి, నెలవారీ, కూలీ, వేతనాలు కూడా అంతే రీతిలో పెంచాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26వేల రూపాయలు ఇవ్వాలని అత్యున్నత న్యా యస్థానం చెప్పిన వేతనాలను అమలు చేయకుండా పెడచెవునా పెడుతూ, రాజకీయ నాయకుల వేతనా లు మాత్రం ఇష్టం వచ్చిన రీతిగా పెంచుకున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిత్యవసర సరుకులపై ధరలు తగ్గించాలి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయా లని కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతు,ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై2023 ఏప్రిల్ 05న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా సిఐటియు కేసముద్రం మండల నిర్మాణ బాధ్యులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ పోరాటా లు కార్మికుల హక్కు అని పోరాటాల ద్వారానే సమ స్యలు పరిష్కారం అవుతాయన్నారు. అంగన్వాడీల స మస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా రేపు(మంగళవారం) రోజున జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చింత మౌనిక, సిఐటి యు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మండల కమిటీ సభ్యులు,ఎం.రజిని, బి.నిర్మల,బి.కవిత ,ఎంవి రమణ,ఎస్.జ్యోతి, జె.లలిత,జి.రాజమణి,ఎస్.వెంక టరమణ, ఎం.విజయ,జాటోత్ మంగీలాల్, ఏ.సురే ష్, మట్టి కృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నా ప్రాణం... ప్రజలే నా దేవుళ్ళు : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రజలే నా ప్రాణం... ప్రజలే నా దేవుళ్ళు... నా గుండెలో ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. సోమవా రం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబానికి చెక్కును అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకు లు, ప్రభుత్వాలు ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమ స్యలు పట్టించుకున్న పాపాన ఏనాడు పోలేదని నేను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుండి 24 గంటల ప్రజల మధ్యలో ఉంటూ నియోజకవర్గం నడిబొడ్డున ఉంటూ ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల సమస్యల సమస్యల భావించి ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకొని రామన్నగూడనికి చెందిన పాశం యాకయ్య మృతి చెందగా వారి భార్య ఆశం విజయకు, నాగారం గ్రామానికి చెందిన చిరబోయిన ఉప్పలయ్య మృతి చెందగా వారి భార్య రామతారకు పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ చెక్కు రెండు లక్షల రూపాయల చెక్కుల ను అందించారు. మండలంలోని మాజీ సర్పంచ్ ధాన్యానాయక్ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబా న్ని పరామర్శించారు. ఆ కుటుంబాన్ని అన్ని రంగాలు గా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకా లను కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. విలేక రులకు సంబంధించిన స్థలాన్ని డబుల్ బెడ్రూమ్ ఇల్లుకు సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ యోగేశ్వరతో మాట్లాడినని త్వరలోనే మీకు స్థలాన్ని మంజూరు చేయిస్తానని తెలిపారు.

దాడులు చేసుకుంటే సహించేది లేదు

ఒకరి భూమి పైకి మరొకరు అన్యాయంగా దౌర్జ న్యం చేసి పోకూడదని ఏదైనా శాంతియుతంగా మా ట్లాడుకోవాలని తెలిపారు. అలా కాకుండా దౌర్జన్యం చేస్తే ఊరుకోమని తెలిపారు. న్యాయమైన లబ్ధిదారు లకు న్యాయం జరిగే విధంగా అధికారులు కృషి చేస్తా రని తెలిపారు. నియోజకవర్గంలో భూ పంపకంలో అన్నదమ్ముల తగాదాలు తప్ప దౌర్జన్యంతో ఒకరు భూమి ఒకరు ఆక్రమంగా చేసుకున్న దాఖలు లేవని వాళ్ళ చేస్తే మేము కూడా ఊరుకోమని అర్హులకు న్యా యం జరిగేటట్లుగా పార్టీ అండగా ఉంటదని తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, వర్కింగ్ మండల ప్రెసిడెంట్ రమేష్, మండల ఉపాధ్యక్షుడు పూలి రామచంద్రు, రైతు సమన్వయ సమితి జిల్లా మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వయసు చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, సర్పంచు కొమ్మ అనిల్,గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం రమేష్, ఆదిరెడ్డి చింతకుంట్ల యాకయ్య, బొల్లు మురళి, జల సోమయ్య, వినోద్ రెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణకు కృషి : డిడబ్ల్యూఓ జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో ఎక్కడా కూడా బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో మహిళలు, శిశు, దివ్యంగుల, వయోవద్దుల సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సిడిపిఓలకు, సూపర్వైజర్లకు, సఖి చైల్డ్ లైన్ బాలల పరిరక్షణ విభాగం సభ్యులతో బాల్య వివా హల నివారణ చర్యలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిడబ్ల్యూ ఓ మాట్లాడుతూ బాల్యవివాహాలు నివారించుటలో గ్రామస్థాయిలో, మండల స్థా యిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేసేందుకు కారణాలను అన్వేషిస్తూ, ఎవరైనా 18 సంవత్సరాలు నిం డక ముందు వివాహం చేయాలనుకుంటున్నారో ముందుగా గుర్తించి బాల్య వివా హం చట్టరీత్య నేరమని తల్లిదండ్రులకు, పిల్లలకు దాని వల్ల కలిగే సమస్యలను తెలియజేస్తూ ముందుగానే అటువంటి ఆలోచన నుంచి విరమింప చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల బాలికల సమస్యల పరిష్కారం కోసము చైల్డ్ లైన్ 1098 నిరంతరంగా పనిచేస్తుంది అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగు తున్నట్టు ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే ఈ హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సూచించారు.వివరాలు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ సిడిపిఓ రమాదేవి, స్టేషన్ ఫ్లోరెన్స్, ఎ సి డి పి ఓ విజయలక్ష్మి, సూపర్వైజర్లు స్వప్న రాణి, సోషల్ వర్కర్ ప్రణయ్, సఖి రేణుక, పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ రాజశేఖర్, చైల్డ్ లైన్ నెంబర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులకు చేరుకున్న పిడిశెట్టి రాజు సైకిల్ యాత్ర

నవతెలంగాణ-దేవరుప్పుల



సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని వారు ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించా లని కోరుతూ కలియుగ ఆంధ్రప్రదే శ్ తిరుపతి వెంకన్న దేవస్థానం వరకు సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం వెంక టేశ్వరపల్లి గ్రామం పీవీ నరసింహారావు కాలనీకి చెందిన ఉద్యమకారుడు, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పిడిశెట్టి రాజు సైకిల్ యాత్ర చేపట్టారు. సోమవారం రోజు ఉదయం జనగామ దేవరుప్పుల మండలానికి చేరుకోగా బీఆర్ఎస్ నాయ కులు సంఘీభావం తెలిపారు.గతంలో రాష్ట్రం ఏర్పడిన నుండి నేటివరకు కేసీఆర్ ప్రతి పుట్టిన రోజు వేములవాడ నుండి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర,సైకిల్ యాత్ర చేశామని రాజు తెలియజేశారు.ఈ సందర్భంగా దేవరుప్పుల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి యాత్రికుడికి సైకిల్ గాలిపంపు ఉచితంగా అందిం చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బస్వ మల్లేష్,తీగల యాదగిరి, దరావత్ ఠాగూర్ నాయక్, కలకుంట్ల సతీష్, కల్లూరి శేఖర్, యువజన నాయకు లు చింత నరేందర్, చింత ఉపేందర్, అశోక్ తరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారస్తుల చట్టం బలోపేతం చేయాలి

నవతెలంగాణ- కేసముద్రం రూరల్

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి గౌరవంగా జీవించే హక్కు ఆధారంగా వీధి వ్యాపారుల చట్టం 2014 తీసుకురా వడం జరిగిందని నేటికీ తెలంగాణ రాష్ట్రంలో వీధి వ్యాపారుల సంక్షేమాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు జరగడంలేదని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాను గంటి విష్ణువర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అవగా హన కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే వీరికి వీధి వ్యాపారుల విక్రేత గుర్తింపు కార్డులను జారీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి వారి సంక్షేమాన్ని వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి : రాంచందర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య అన్నారు. సోమవారం బొమ్మ కల్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్య మన్నారు. కేసీఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎత్తి చూప డం కోసం బీజేపీ ఈ ప్రజా గోస-బీజేపి భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర వ్యా ప్తంగా సుమారు 11వేల స్ట్రీట్ కార్నర్ సమావేశాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, జిల్లా నాయకులు కొలుపుల శంకర్, అలిసేరి రవిబాబు, తళారి సోమయ్య, పల్లె కుమార్, జలగం ఆనంద్, సాయిని రవి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

పోడు రైతులకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల



రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలలో ఆమోదం పొం దిన పోడు భూముల దరఖాస్తులకు యధావిధిగా వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరి జన సంఘం మండల కార్యదర్శి భూక్య హరి నాయ క్ డిమాండ్ చేశారు. దరఖాస్తులు చేసుకున్న పోడు సాగుదారులు అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజన సంఘం అధ్వర్యంలో సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించి ఆర్ఐకి మెమోరండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులను పునర్ పరిశీ లించి గ్రామసభలో అనుమతి పొందిన దరఖాస్తులన్నిటింటికి హక్కు పత్రాలు ఇ వ్వాలని శాటిలైట్ మ్యాప్‌ల పేరుతో ఇష్టరాజ్యంగా పోడు దరఖాస్తులను తిరస్కరి స్తున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోడు సాగు దారులైన గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డి మాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు మలోత్ శాంతి కుమార్, నాయ కులు కిషన్ నాయక్, శ్రీను నాయక్,ఫుల్ సింగ్ నాయక్, వీరన్న, పోడు రైతులు మంగులు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర



దాతల సహాయాన్ని సద్విని యోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించా లని రామచంద్రు తండాకు చెంది న యూత్ నాయకుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. సోమవారం చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన సొంత డబ్బుతో ఆయన పరీక్ష సామా గ్రిని అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మడిపెద్ది వెంకన్న అధ్యక్షత న నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ని ప్రతి ఒక్కరు ఇతరులకు సాయం చేయడాన్ని బాధ్యతగా భావించాలన్నారు. పదో తరగతిలో పది జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.3 వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేస్తామన్నారు. తన తల్లి పేరిట స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి, మండలంలో సేవా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. తన సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ పరీక్షల సమ యాన్ని వృథా చేసుకోకుండా ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని, తమకు తోచిన స్థాయిలో ఇతరులకు సాయం చే యాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మున్సిపల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు

మునిసిపల్ శాఖ చట్టాలపై ప్రతి కౌన్సిలర్ అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహిస్తున్న మున్సిపల్ చట్టాలపై శిక్షణ శిబిరానికి తొర్రూర్ మున్సిపల్ పాలకవర్గం హాజరయ్యామని తెలి పారు. ఈ సందర్భంగా ఛైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ చట్టాలపై అవగాహన శిక్షణ శిబిరంకు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ చట్టాలపై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలియజేశారు. శిబిరాలు ఏర్పాటు చేయడం వలన కౌన్సిలర్లందరికీ చట్టం పై అవగాహన ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమ నేని శ్రీనివాసరావు. కౌన్సిలర్లు భూసాని రాము,తూనంరోజా,సంగీత రవి, యము నా జంప, సునీత జై సింగ్, గజానంద్, అలివేలు, దొంగరి రేవతి శంకర్, నాగ జ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపులశంకర్, మాధవి అనిల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే సీజీఆర్ఎఫ్

నవతెలంగాణ-చిన్నగూడూరు/మహబూబాబాద్

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సీజీఆర్ఎఫ్ చట్టం ఉందని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జ్ శ్రీ రంగారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి మెంబర్ (టెక్నికల్) చీఫ్ జనరల్ మేనేజర్ మనోహర్, మెంబర్ (ఫైనాన్స్) చీఫ్ జనరల్ మేనేజర్ కష్టయ్య ముఖాముఖి కార్యక్రమంలో పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ రంగారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి అవలంబించిన సందర్భంలో వినియోగదారులు తమ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్లు కాలి పోతే 48 గంటల్లోపు విద్యుత్ అధికారులే ట్రాన్స్ఫార్మర్‌లను బిగించి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు. విద్యుత్ రవాణా కోసం రైతులు ప్రైవేట్ గా వాహనం తీసుకొస్తే సంస్థ నుండే రూ.700 రూపాయలు రవాణా ఖర్చుల కింద ఇవ్వాలన్నారు. సీపీఐ ఫ్లోర్ లీడర్ విజయ సారథి రెడ్డి ఫిర్యాదు చేస్తూ మున్సిపల్ కేంద్రంలో ఇంటి నిర్మాణం చేసుకొని డోర్ నెంబర్లు వచ్చినప్పటికీ కరెంటు మీటర్లు ఇవ్వడం లేదన్నారు. మూడు కోట్ల సెంటర్లో కరెంట్ పోల్స్ ప్రమాదకరంగా వేశార న్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదన్నా రు. తొర్రూర్ జడ్పీటీసీ శ్రీనివాస్ ఫిర్యాదు చేస్తూ విద్యుత్ ప్రమాదంలో చనిపో యిన వ్యక్తుల కుటుంబాలకు ప్రస్తుత జీవన ప్రమాణాల దృష్ట్యా రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. లింగన్న ఫిర్యాదు చేస్తూ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో 20 యూనిట్లకే రూ.414 కరెంటు చార్జి పడుతుందన్నారు. జిల్లా కేం ద్రంలోని మీటర్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని వినియోగదారుల జిల్లా సెక్రె టరీ శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా శ్రీ రంగారావు సమాధానం ఇస్తూ ఫోరం లో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం అవుతాయని తెలిపారు. వినియోగదారులు సమస్యలు ఏమైనా ఉన్నా సీజీఆర్ఎఫ్ కార్యాలయం ఇంటి నెంబర్ 2-5-58 ముఖ్య తపాల కార్యాలయం ఎదురుగా నక్కల గుట్ట హనుమకొండ పిన్ నెంబర్ 50600, ఫోన్ నెంబర్ 0870-2951551 ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హాథ్ సే హత్ జోడో యాత్ర విజయవంతం చేయండి

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగారాఘవరెడ్డి అన్నారు. ఈ నెల15 న ఉదయం 8 గంటల నుండి మండల కేంద్రం నుండి ధర్మాపురం, విస్నూర్, పాలకుర్తి వరకు ఉంటుందని తెలిపారు. అందులో భాగంగా నేడు రాత్రి రేవంత్ రెడ్డి బస చేసే ఏర్పాట్లను టిపి సిసి మెంబర్ లకావత్ లక్ష్మి నారాయణ నాయక్, మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్‌లో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసాని ఎర్రయ్య ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు గండిపెల్లి యాకయ్య, జిల్లా కార్యదర్శి కాసరపు ధర్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పల సురేష్ బాబు,నీలారపు శ్రీపాల్ కాంగ్రెస్ మండల నాయకులు ఆకుల రాములు, ఆకుల సోమనర్సయ్య, దౌపాటి కొమురయ్య, రతన్, పసునూరి సుధాకర్, తోటకూరి రమేష్, పాము నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్తి రెడ్డి ఎమ్మెల్యే కాదు... కబ్జా రెడ్డి : షర్మిలా

నవతెలంగాణ-జనగామ డెస్క్

ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ ఎమ్మెల్యే కాదు... కబ్జాల రెడ్డి అని వైయ స్సార్ టీపి అధినేత్రి వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శించారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా సోమవారం పాదయాత్ర జనగామ పట్టణానికి చేరు కుంది. ప్రజాప్రస్థానం పాదయాత్రకు జనం నీరాజనం పలికారు. ఈ సందర్భం గా జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన మహా సభ లో షర్మిల పాల్గొని మాట్లాడారు. బంగారు తెలంగాణ తెస్తారని ముఖ్యమంత్రి కేసీ ఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.అబద్ధపు మాటలుచెప్పి పబ్బం గడుపుతున్నారని అన్నారు. ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ నియోజకవర్గంలో కబ్జాలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేద ని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కబ్జా కోర్లను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేక ప్రజలకు అబద్ధా లు చెబుతున్నారని అన్నారు. ఇక రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నడో..దొంగ యాత్ర చేస్తున్నడో... అర్థం కావడం లేదు అని విమర్శించారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లిలో పితృ వియోగం చెందిన సీనియర్ జ ర్నలిస్ట్ ఆవుల యుగంధర్ కుటుంబా న్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో యంపిపి వోలం చంద్రమోహ న్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ దామరకోండ ప్రవీణ్, మండల అధ్యక్షులు నజీర్,అహ్మద్, కార్యదర్శి కముటం శ్రీను,వైస్ యంపి పి రావుల నవీన్‌రెడ్డి, రవీందర్, రమే ష్, యాకుబ్ రెడ్డి,బండారు గోపి, మం చాల యకరాజ్యం, సంకు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-పెద్దవంగర

గత రెండు రోజులుగా కనిపించ కుండా పోయిన మహిళా మృతదేహం గంట్లకుంట శివారు ఎస్ఆర్ఎస్పీ కా లువలో తేలిందని ఏఎస్సై విజయ రాజు తెలిపారు. మండలంలోని చిన్న వంగర గ్రామానికి చెందిన కనుకుంట్ల ఎల్లమ్మ (52) ఇటీవల అదృశ్యమైంది. ఎల్లమ్మ రోజు మాదిరిగానే కూలీ పను లు వెళ్లి తిరిగిరాలేదు. పోలీసులు మి స్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యా ప్తు చేపట్టారు. కాగా చిన్నవంగర శివా రు ఎస్ఆర్ఎస్పీ కాలువలో ప్రమాదవ శాత్తు జారిపడి మృతిచెందిందని, గంట్లకుంటలో మృత దేహం లభ్యమై నట్లు పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

వృథా ఖర్చులు తగ్గించుకోవాలి : కలెక్టర్ డాక్టర్ గోపి





నవతెలంగాణ-వరంగల్

ప్రతిఒక్కరూ వృథా ఖర్చులు తగ్గించుకొని, పొదుపు చేసుకోని ఆర్థికంగా బలోపేతంగా ఉండడం ఎంతో ముఖ్యమని జిల్లాకలెక్టర్ డాక్టర్బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2023ను లీడ్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2.కి.మీ వాకెథాన్ నిర్వహించారు. కలెక్టరెట్ నుండి ఏకాశీల పార్క్ వరకు జరిగిన ఈ వాక్ థన్‌ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు జిల్లాలోని అన్నిబ్యాంకుల ద్వారా, ఆర్థిక అక్షరాస్యత క్యాంపులు వివిధ గ్రామపంచాయతీ మున్సిపల్ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మనం బ్యాంకుద్వారా రుణాలను నిమిషాల వ్యవధిలో పొందవచ్చునని, సైబర్ నేరగాళ్ళ నుంచి మనం తప్పించుకోవాలంటే మనం బ్యాంకు ఓటీపీలు ఇతర లింకులు ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశపడ కుండా ఎవరితో చెప్పకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆర్థిక మోసాలకు గురైన వారు 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రాజు, యుబిఐ డిప్యూటీ ఆర్ఎం వజీర్ సుల్తాన్, కెనరా బ్యాంక్ ఆర్ఎం మాధవి, శ్రీనివాస్ , డిసిసిబి ఏజీఎం రాజశేఖర్, సిబిఐ ఐఓబి, ఏపీజీవీబీ, ఎస్‌బీఐ వివిధ బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ హాల్లో ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుండి 63 దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని, అవి శాఖలవారిగా దరఖాస్తుల వివరాలు తెలియ పరచడం అయినదని ఆయన అన్నారు. భూమికి సంబంధించిన సమస్యలు 18, ఎడ్యుకేషన్ 3, ఎంజీఎం 7, ఎస్సీ కార్పొరేషన్ 9, జిడబ్ల్యుఎంసీ 2, పోలీస్ కమిషనర్ 1, ఆర్డీవో నర్సంపేట 3, విద్యుత్ 1, ఏడి సర్వే 2, ఇరిగేషన్ 1, ఆర్డీవో వరంగల్ 5, ఎంపీడీవో 2, ఈసెక్షన్స్ సూపరిండెంట్ 8, డిడబ్ల్యుఓ 1 చొప్పుల విభాగాల వారిగా దరఖాస్తులువచ్చాయన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణిలో అనేక సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధి దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే నరేందర్

ఓసిటీలో మూడురోజులు కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ


ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచి దేశంలోనే ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు.సీఎంకేసీఆర్‌జన్మదినం సందర్భంగా ఈనెల15,16,17తేదీల్లో ఆజం జాహి మిల్ గ్రౌండ్ (ఓసిటీ)లో వేడుకలు నిర్వహిస్తుండగా సోమవారం ఎమ్మెల్యే నరేందర్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ మా ట్లా డుతూ కెసిఆర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విజన్ ను డిస్ప్లే చేయనున్నట్లు తెలిపారు. ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతి కార్యక్రమాలు మూడురోజులపాటు ఉంటాయన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావులు హాజరవుతున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈనెల 18న మహాశివరాత్రి సందర్భంగా ఇదే ప్రాంతంలో శివపార్వతుల కళ్యాణం, మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రిస్టియన్ కాలనీ, గిరి ప్రసాద్ నగర్ లలో బస్తీ దావఖానాలను మంత్రి హరీష్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. ఆజం జాహి మిల్ గ్రౌండ్ లో త్వరలోనే నూతన వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు, మూడు రోజులపాటు జరిగే కెసిఆర్ జన్మదిన వేడుకలతో పాటు మహాశివరాత్రి వేడుకలకు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజలు భారీ ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కెనాల్ నీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఉమ్మడి ఏనుగల్ గ్రామానికి రావాల్సిన కెనాల్ నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రామస్థులు వరంగల్ జిల్లా ఇరిగేషన్ ఏస్ ఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు తక్కలపెల్లి భాస్కర్ రావు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ, ఏనుగల్ రైతు బంధు సమితి అధ్యక్షుడు సాంబారు లింగమూర్తి, మాజీ అధ్యక్షుడు ధమిశెట్టి నర్సింగం, మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు, బట్టు తండా సర్పంచ్ భట్టు అమ్మి వీరన్న నాయక్, గ్రామ పెద్దలు నల్లపు దేవేందర్,గంధం దేవేందర్, కానిగంటి రవీందర్, దాసరి యాదగిరి వార్డు సభ్యులు తోర్రి లక్ష్మణ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు





నవతెలంగాణ-కాజీపేట

రెండవదశ ఆజాది కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఉమెన్స్, గర్ల్స్ ఇన్ సైన్స్ కార్యక్రమం సౌత్ సెంట్రల్ రైల్వే కాజీపేట జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైల్వే ఉద్యోగుల పిల్లలు, చిన్నారులు, మహిళా కళాకారులు ప్గాల్గొని భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు, కవితా సంపుటి, దేశభక్తి గీతాలు, సమాజ మేలుకొలుపు పాటల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెలహాస్య, సనాయి కతి, కనిశ్కసాయి, రమాదేవి, పాయల్ చటర్జీ, పరి చటర్జీ, కల్పిత, పరిణీత, సుష్మిత, అమిత్ భాస్కర్, రేణు, షణ్ముఖసాయి, రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, ధరావత్ రఘు, ప్రశాంత్, ప్రవీణ్, ప్రశాంత్, మాధవరావు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

19న వీర శివాజీ శోభయాత్ర

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 19న శివాజీ జయంతిని పురస్కరించుకొని వీర శివాజీ శోభయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు హిందూవాహిని వరంగల్ జిల్లా అధ్యక్షులు రూపిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19న యాత్ర కడిపికొండ బ్రిడ్జి చౌరస్తాలో ప్రారంభమై కాజీపేట, హన్మకొండ ప్ర ధాన రహదారిగుండా ఎంతో కన్నుల పండుగగా సాగుతు హన్మకొండ చౌరస్తా సభతో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగవెల్లి సాగర్, రాకేష్‌రెడ్డి, అనిల్ కుమార్, నవీన్ రెడ్డి, రానా అభి పాల్గొన్నారు.

ఆరె కుల సంక్షేమ భవన్ భూమిపూజ వాయిదా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 15న నిర్వహించనున్న ఆరెకుల సంక్షేమ భవన్ భూమిపూజ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆరెకుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉండడం చేత భూమి పూజా వాయిదా వేయడం జరిగిందని భూమి పూజా తేదీని తదుపరి తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జెండా అంబయ్య, సోమిడి శ్రీనివాస్, జి.మనోహర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఎల్.నేతాజి, జిల్లా నాయకులు అముదపురం శ్రీధర్, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ

కాజీపేట : మండల శివారులోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు నత్య పుష్పాంజలి పోటీల్లో పాల్గొని ఉత్తమప్రతిభ కనబరిచి బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అశ్రీత, అనుజ్ఞ నాట్య గురువు శారద పర్యవేక్షణలో మహా పుణ్యక్షేత్రం కాశీ విశ్వనాథ్లో నిర్వహించిన నత్య పుష్పాంజలి లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి వారణాసి అసెంబ్లీ సభ్యులు శ్రీవత్సవ చేతుల మీదుగా బహుమతి ప్రశంస పత్రాన్ని అందుకోవడం పాఠశాల గర్వకారణం అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం ముందుకు వెళ్తుంది అన్నారు.

స్టే వేకెన్సీ కి నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-మట్టెవాడ

యూజీ ఆయుష్ వైద్యవిద్య సీట్ల భర్తీకి కాను ఈ నెల 14 వ తేదీ వరకు స్టే వేకెన్సీ విడత వెబ్‌కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు సోమవారం కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనివర్సిటీ పరిధిలోని ఆయుష్ కళాశాలల్లో హెూమియోపతి (బీహెచ్ఎంఎస్), ఆయుర్వేద (బీఏఎంఎస్),యునాని (బీయూఎం ఎస్), నేచురోపతి-యోగా (బీఎన్‌వైసీ) కోర్సుల్లో మిగిలిపోయిన కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈనెల 14న మధ్యాహ్నం 3 గంటల వరకు తుదిమెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు కళాశాలల వారీగాఆప్షన్లు నమోదు చేసుకోవాలి. మరింత సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్ www.knruhs.telangana.gov.inను చూడవలసిందిగా యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఐదవ తరగతి గురుకుల ప్రవేశాలకు ఆహ్వానం

కాజీపేట : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐ దవ తరగతి ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తు ఆహ్వాని స్తున్నట్లు హనుమకొండజిల్లా సమన్వయ అధికారిణి, మడికొండ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ డి.ఉమా మహేశ్వరి తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన కేజీ టు పీజీ ఉచితవిద్య పథకంలో భాగంగా 2023 24 విద్యా సంవత్స రానికి గాను గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు విద్యార్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, అర్హత కలి గిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో మార్చి 6 వరకు రూ.100లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



నవతెలంగాణ-కాజీపేట

కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని వీడి నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కల్వ శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా భారతదేశంలోని అన్నిరాష్ట్రాల కేంద్ర కార్మికులు ఎన్పీఎస్‌ను వ్యతిరేకిస్తూ ఓపిఎస్‌అమలు చేయాలని ఏఐఆర్ఎఫ్, సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు కాజీపేట ఎలక్ట్రికల్ లోకోషెడ్‌లో బ్రాంచ్ సెక్రటరీ నాయిని సదానందం ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జోనల్ అధ్యక్షులు కామ్రేడ్ కాల్వ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలలో ఎన్పిఎస్‌కు వ్యతిరేకంగా ఓపిఎస్ అమలుపరచాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడైన కార్మిక హక్కులను సాధించుకుంటామని, కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి కార్మికులందరూ ఏకం కావాలన్నారు. అనంతరం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సంతకాల సేకరణ చేసి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ కార్యవర్గం, యూత్ కమిటీ, కార్మికులు పాల్గొన్నారు.

కెపాసిటర్‌తో విద్యుత్‌ను వాడుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి


రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్లకు కెపాసిటర్ తో విద్యుత్‌ను వాడుకోవాలని కరెంటు ఏడి చంద్రమౌళి తెలిపారు.కెపాసిటర్‌పెట్టు కోవడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ మీద లోడ్ తక్కువ పడటం వలన ఎక్కువ రోజులు కాలిపోకుండా వుంటుందన్నారు.అలాగే లోఓల్టేజ్ సమస్య తగ్గుతుందని మోటార్ ఎక్కువ వేడి కాదన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తోడుతుందని, నాణ్యమైన కరెంట్‌ను సరఫరా చేస్తుందని చెప్పారు.అధిక లోడ్ పడినా మోటార్ కాలిపోదని రైతులకు తెలిపారు. అలాగే ఆటోస్టార్టర్ పెట్టుకోవడం వలన నష్టాల గురించి వివరించారు. మొదటగా కరెంట్ వచ్చిన సమయాల్లో ఎక్కువ కరెంట్‌ను తీసుకుంటుంది. దీని ద్వారా ట్రాన్స్‌ఫార్మర్ వైండింగ్ బలహీనపడి కాలిపోవడం జరుగుతుందన్నారు.ఒకేసారి అన్ని మోటార్లు ఆన్‌కావడం వలన ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్‌పడి కాలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రత్యామ్నాయంగా రైతులు సహకరించి కెపాసిటర్ బిగించుకోవాలన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ నందుగల చారిత్రక మెట్టుగుట్టపై దక్షిణ కాశీగా స్వయంభుగా వేరే తిరుగుతున్న మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు నిర్వహించే జాతర ఏర్పాట్లను సోమవారం కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ పరిశీలిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడికొండ సీఐ వేణు, ఎస్సైలు నర్సింహా రావు, దివ్య, ఆలయ ఈవో శేషు భారతి, చైర్మన్ దువ్వ నవీన్ ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన కీర్తి రెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకని పర్తి గ్రామానికి చెందిన వొంటెల తిరుమల మహేందర్‌ల కూతురు శుభకార్యానికి సోమవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆమె వెంట నాయకులు కరుణాకర్, విద్యాసాగర్, శ్రీనివాస్, మురళి, ఇంద్రసేన పాల్గొన్నారు.

ఆనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక









దేవరుప్పుల మండలంలో..

జీపీ సిబ్బంది పాదయాత్ర

దృశ్యమాలిక





















